క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ నాయకుడికి నివాళులు



పెదవెంకటేశ్వర్లు మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పొన్నలూరు: మండలంలోని కోటపాడు పంచాయతీ బాలిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గజ్జల పెద వెంకటేశ్వర్లు (65) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడంతో వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్నాటి వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం పెదవెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఉప సర్పంచ్ తిప్పలూరి ప్రతాప్‌రెడ్డి, నాయకులు సానేపల్లి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి ఉచిత శిక్షణ ప్రారంభం

కొండపి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ట్రైనింగ్ సెంటర్లో ఏప్రిల్ 7 నుంచి ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ హబ్ సెంటర్లో డొమెస్టిక్ ఐటీ హెల్ప్ డెస్క్ అటెండెన్స్ కోర్స్, టైలరింగ్‌పై మూడు నెలల పాటు శిక్షణ తరగతులు ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన యువతీ, యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆఖరి తేదీ మార్చి 31 అని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతీ యువకులకు ఏప్రిల్ 7వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. డొమెస్టిక్ ఐటీ హెల్ప్ డెస్క్ అటెండెంట్‌కు విద్యార్హత 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్, టైలరింగ్ శిక్షణకు విద్యార్హత 8వ తరగతి అని తెలిపారు. శిక్షణ తరగతులు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటాయని తెలిపారు. వివరాలకు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ గోపీకృష్ణ 88979 64505 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం



హనుమంతునిపాడు: వేసవిలో సోకే సీజనల్ వ్యాధులపై ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి డివిజన్ ఆరోగ్య శాఖ డిప్యూటీ డీఎంహెచ్‌వో ఆర్ సుజన పేర్కొన్నారు. శుక్రవారం పీహెచ్‌సీలో జరిగిన ఆశాలకు, ఆరోగ్య సిబ్బందికి జరిగిన సెక్టార్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఆస్పత్రిలో రికార్డులు, మందులు, ఓపీలు, సిబ్బంది హాజరు, ల్యాబ్ పరిశీలించారు. కార్యక్రమంలో మెడికల్ అధికారి సందీప్‌కుమార్, డాక్టర్ లక్ష్మీభార్గవి, సీహెచ్‌ఓ కేవీ చెన్నయ్య, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలి




మాట్లాడుతున్న నాయకులు

పామూరు: జాబ్ కార్డులు ఉన్న కూలీలందరికి రాజకీయాలకు అతీతంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జాలా అంజయ్య అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం బత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా జాలా అంజయ్య మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం కరువు ప్రాంతంగా మారిందని ఈప్రాంత ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యాటా వీర నారాయణ, ఎం .రామయ్య, చల్లా వెంకటేశ్వర్లు, జయరావు పలువురు పాల్గొన్నారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

కనిగిరిరూరల్: వార్షిక రుణ ప్రణాళిక శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పీడీ నారాయణ అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం స్వయం సహాక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీ అంబేడ్కర్, ఏపీఎం అశోక్, డీఎంజీ జిలాని, సీసీలు, వీఓఏలు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



కొండపిలో రోడ్డు కనిపించక లైట్లు వేసుకొని ప్రయాణిస్తున్న వాహనదారులు



ఉదయం 7 గంటల సమయంలో మంచు దుప్పటిలో సింగరాయకొండ రైల్వేస్టేషన్

ఉదయం మంచు.. మధ్యాహ్నం మంట



ఎండ ప్రభావంతో నిర్మానుష్యంగా మారిన కొండపి ప్రధాన రహదారి



కందుకూరు రోడ్డులో ఉదయం 7 గంటల సమయంలో మంచు ఇలా..

కొండపి/సింగరాయకొండ: ప్రతి రోజూ తన ప్రతాపాన్ని చూపించే భానుడి మీద కోపం వచ్చి మంచు తెరలు ప్రజలను సంతోషింపజేశాయి. శుక్రవారం ఉదయాన్నే లేచి చూసేసరికి చల్లని పొగ మంచు.. ఎదురుగా ఏమీ కనిపించని విధంగా మంచు కురియడంతో కొండపి, సింగరాయకొండ ప్రజలు తడిసి ముద్దయ్యారు. ఉదయం 5 గంటల నుంచి తొమ్మిదిన్నర గంటల వరకు మంచు ప్రభావం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంచు ప్రభావం తీవ్రంగా ఉన్నందువలన దగ్గరకు వచ్చే వరకు కూడా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కొంత మంది వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణాన్ని కొనసాగించారు.

మధ్యాహ్నం మండిన ఎండ..

ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి మూడు గంటల వరకు రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి. రోడ్లమీద వ్యాపారం చేసుకునేవారు వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చినవారు ఎండ ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మార్చి చివరిలోనే ఎండలు ముదరడంతో ఏప్రిల్, మేలో ఇంకా ఎండలు ఏ విధంగా ఉంటాయని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

☛ సింగరాయకొండ మండలంలో శుక్రవారం ఉదయం మంచు తీవ్రత.. మధ్యాహ్నం ఎండవేడిమి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత కొద్దిరోజులుగా మంచు తీవ్రత తగ్గినప్పటికి ఒక్కసారిగా శీతాకాలాన్ని తలపిస్తున్నట్లు ఉదయం మంచు తీవ్రత భారీగా ఉంది. మండల కేంద్రంలో సుమారు 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వాతావరణంలో అనూహ్యమార్పుల కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రభావం ఉందని, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు తెలియజేస్తున్నారు. ఎండతీవ్రత కారణంగా ప్రభుత్వం పంచాయతీల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్మార్ట్ మీటర్ల విషయంలో పెద్ద మోసం



కనిగిరిలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు



పామూరులో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

పామూరు: కూటమి ప్రభుత్వం అదానీతో విద్యుత్ ఒప్పందాన్ని విరమించుకునేంతవరకు నిరసన పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొమ్మలపాటి మాల్యాద్రి అన్నారు. మండల కేంద్రం పామూరులోని విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఖాదర్‌బాషా అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలన్నారు. నాడు స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని పిలుపునిచ్చిన నేటి కూటమి నేతలు నేడు మళ్లీ పాత పద్ధతినే అనుసరించడం ఏమిటని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ధరలు పెంచడం ఎంతవరకు సమంజసమన్నారు. ఓ వైపు పనులులేక, మరోవైపు పండిన పంటలకు గిట్టుబాటు ధరలులేక రైతుల ఇళ్లలోనే పంటలు మగ్గుతున్నాయన్నారు. వెంటనే ఎన్నికల హామీలను అమలుచేయాలని, రైతుల కష్టాలు తీర్చాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్. వెంకటేశ్వర్లు, కాశే శంకర్, ఎస్డీ గౌస్‌బాషా, షేక్. గులాం రసూల్ పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

కొండపి: సర్దుబాటు చార్జీల పేరుతో పెంచిన కరెంట్ బిల్లులను తగ్గించాలని కొండపి ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీపీఎం నాయకుడు కేజీ మస్తాన్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచం అని చెప్పిన కూటమి నాయకులు అధికారం రాగానే ట్రూ అప్ చార్జీల పేరుతో కరెంట్ చార్జీలు పెంచటం దుర్మార్గమన్నారు. పేదలకు నష్టం కలిగించే చర్యలు మానుకోక పోతే ప్రజలను చైతన్య వంతం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గడ్డం వందనం, మాధవరెడ్డి, బ్రహ్మయ్య, వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

కనిగిరిరూరల్: సర్ చార్జీలపేరితో పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పీసీ కేశవరావు అన్నారు. శుక్రవారం స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ ధర్నా చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పీసీ కేశవరావు మాట్లాడుతూ నాడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ.. వాటిని పగులగొట్టండని పిలుపు నిచ్చిన లోకేష్ బాబు.. అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి లోకేష్ వాటిని సమర్థించడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. కార్యక్రమంలో నాయకులు బషీరా, ప్రసన్న, నరేంద్ర, ఏడుకొండలు, పిచ్చయ్య, వెంకటమ్మ, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.



టంగుటూరులో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

టంగుటూరు: సర్దుబాటు చార్జీల పేరుతో పెంచిన కరెంట్ బిల్లులను తగ్గించాలని స్థానిక బొమ్మల సెంటర్లో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు టీ. రాము, వి. మోజెస్, టీ. రామ్మూర్తి, ఎం. యానాది, జీ. సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా మండల సమావేశం

జరుగుమల్లి(సింగరాయకొండ): మండల సమావేశం రసాభాసగా సాగింది. జరుగుమల్లి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ బెల్లం నిర్మల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా వేసవి తీవ్రతను తట్టుకునేందుకు గ్రామాల్లో దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈవోఆర్డీ ఏడుకొండలు ప్రజాప్రతినిధులు, అధికారులకు సూచించారు. వ్యవసాయాధికారి యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారని తెలిపారు. పశువైద్యాధికారి శ్రావణి మాట్లాడుతూ పశువులకు బీమా సౌకర్యం ఉందని, ప్రస్తుతం 39 గేదెలకు మాత్రమే ఇన్సూరెన్స్ కట్టించామని తెలిపారు. ఏపీఎం జయరాజ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా స్త్రీనిధి వసూళ్లు సక్రమంగా లేకపోవటంతో కొత్తవారికి ఈ పథకం కింద రుణాలు ఇవ్వలేదని చెప్పడంతో చింతలపాలెం సర్పంచ్ హరిబాబు కల్పించుకొని అప్పటి ఏపీఎం భాగ్యలక్ష్మి ప్రవర్తన కారణంగా నిధులు వసూళ్లు సక్రమంగా జరగలేదన్నారు. అప్పులు పేరుకుపోయాయని అంతేకాక ఒక్కొక్కరికి మూడు రుణాల చొప్పున ఇచ్చిందని ఆరోపించారు. ఏపీవో నాగరాజు మాట్లాడుతూ వేసవిలో పశువులకు తాగునీటి సమస్య తీర్చడానికి ఒక్కొక్కటి రూ.33 వేల అంచనా వ్యయంతో గ్రామాలలో నిర్మిస్తామని తెలిపారు. దీంతో వాటికి నీరు ఎలా సరఫరా చేస్తారు అని పైడిపాడు సర్పంచ్ నాగినేని భాస్కర్ ప్రశ్నించాడు. గతంలో ఇలాగే తొట్లు కట్టారని తరువాత రాళ్లు పీక్కుపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. సమావేశంలో పలు శాఖల అధికారులు తమ ప్రగతిని చదివి వినిపించారు. ఎంపీడీఓ రమణమూర్తి, మండల, గ్రామస్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



ఏపీఎం జయరాజ్‌తో వాదులాడుతున్న హరిబాబు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జరుగుమల్లి (సింగరాయకొండ): జరుగుమల్లి మండలంలోని జరుగుమల్లి, కామేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఏఈ హర్షీష్ తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చెట్లను కొట్టే కార్యక్రమం ఉన్నందున ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుమల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని జరుగుమల్లి, పంగులూరివారిపాలెం, చింతలపాలెం, దావగూడూరు, వావిలేటిపాడు, నందనవనం, కామేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కామేపల్లి, పచ్చవ, వర్థినేనివారిపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని కావున విద్యుత్ వినియోగదారులు తమకు కలిగే అసౌకర్యానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు




ఎస్ఈ వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరిరూరల్: రానున్న వేసవిలో పట్టణంలో విద్యుత్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ విద్యుత్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వరరావుకు విన్నవించారు. శుక్రవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో ఎస్ఈకి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ విద్యుత్ సమస్య ఉందో అక్కడ తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లో ఓల్టేజీ, విద్యుత్ తీగలు, స్తంభాల సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎస్ఈని చైర్మన్ గఫార్ సన్మానించారు. అలాగే స్థానిక డిగ్రీ కళాశాలలో పీఎం ఉషా పథకం కింద రూ.5 కోట్లతో జరుగుతున్న, నూతన భవన నిర్మాణ పనులు, మరమ్మతు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఈఈ ఉమాకాంత్, ప్రిన్సిపాల్ జే ఉషారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

హనుమంతునిపాడు: అంగన్‌వాడీ కార్యకర్తలు సెంటర్లను సక్రమంగా నిర్వహించకపోతే.. సమయపాలన పాటించని కార్యకర్తలపై చర్యలు తీసుకుంటామని వెలిగండ్ల ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీవో పి.సరోజిని హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు సెక్టార్ సమావేశం జరిగింది. సమావేశంలో ఆమె మాట్లాడుతూ సెంటర్లలో పిల్లలకు ఎత్తులు, బరువుల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు అందించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు షేక్ గౌషీసాబేగం, కృపావరం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ హుండీ ఆదాయం రూ.2.13 లక్షలు



హుండీ నగదు లెక్కింపు పర్యవేక్షిస్తున్న ఈఓ, సిబ్బంది, అర్చకులు

సీఎస్‌పురం(పామూరు): ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో నారాయణస్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం భైరవకోన ఆలయ ఈవో డీ వంశీకృష్ణారెడ్డి పర్యవేక్షణలో, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. హుండీ కానుకలు 27 ఫిబ్రవరి 2025 నుంచి 28వ తేదీ మార్చి వరకు సంబంధించి లెక్కింపు నిర్వహించినట్లు తెలిపారు. ప్రధాన హుండీల ద్వారా రూ.1,95,010, అన్నదానం హుండీల ద్వారా రూ.18,446 కాగా మొత్తం రూ.2,13,456 ఆదాయంగా వచ్చినట్లు ఈఓ, చైర్మన్‌లు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, అర్చకులు పాల్గొన్నారు.

ముస్లిం, మైనారిటీల అభివృద్ధే లక్ష్యం

సింగరాయకొండ: ముస్లిం, మైనారిటీల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. మండల కేంద్రంలోని ఈద్గమిట్టలో శుక్రవారం రాత్రి ముస్లిం, మైనార్టీ సోదరుల ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ ముస్లిం సంక్షేమం కోసం బడ్జెట్‌లో 5,434 కోట్లు, హజ్‌యాత్రలకు 14 కోట్లు కేటాయించామన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సమష్టిగా పనిచేద్దాం



భాస్కర్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, నాగేశ్వరరావులను సన్మానిస్తున్న దద్దాల



భాస్కర్ రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు, పార్టీ నాయకులు

● దద్దాలను సన్మానించిన భాస్కర్‌రెడ్డి, రత్నం, నాగేశ్వరరావు

కనిగిరిరూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మనమంతా ప్రణాళికా బద్ధంగా సమష్టిగా పనిచేద్దామని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్రస్థాయిలో వివిధ విభాగాల్లో పదవులు పొందిన ఆవుల భాస్కర్‌రెడ్డి (వైఎస్సార్ సీపీ రాష్ట్ర వలంటరీ విభాగం జనరల్ సెక్రటరీ)ని, కటికల వెంకట రత్నం (పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ)ని, గాలి నాగేశ్వరరావు (పార్టీ చేనేత విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరి)లను పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఘనంగా సన్మానించారు. అనంతరం వారంత దద్దాల నారాయణ యాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ వివిధ విభాగాల నాయకులు దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, ఇండ్లా శ్రీకాంత్, మల్లెల యాకోబు, పలుకూరి భాస్కర్, దమ్ము వెంకటయ్య, ముద్దా బాబు, స్వర్ణ ఏడుకొండలురెడ్డి, పావబత్తిన నాగేశ్వరరావు, గొబ్బిళ్ల శ్రీను, కంటు కేశవ, శ్రీను, సిగా కృష్ణారావు, తాతపుడి సురేష్, గొరిగే మాలకొండయ్య, ఆంటోని, తమ్మినేని శివరామిరెడ్డి, గాలి ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆవుల భాస్కర్‌రెడ్డికి ఘనంగా సన్మానం..

పార్టీ వలంటరీ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులైన ఆవుల భాస్కర్‌రెడ్డిని పలువురు ఘనంగా సన్మానించారు. చిన ఇర్లపాడు గ్రామస్తులతో పాటు, పట్టణంలోని కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులున్నారు.

వెలిగండ్ల,(కనిగిరి రూరల్): పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులైన కటికల వెంకట రత్నంను వెలిగండ్ల మండలం గుడిపాటి పల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా భాస్కర్‌రెడ్డి, వెంటరత్నం, నాగేశ్వరరావులు మాట్లాడుతూ నమ్మకంతో ఉన్నత పదవికి అవకాశం కల్పించిన మాజీ సీఎం, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, ఎంపీ వైవీ సుబ్బారెడ్డికి, పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, పార్టీ ఒంగోలు పార్లమెంటరీ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావుకు, పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌కు, వలంటరీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగార్జున యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం



ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పిస్తున్న ఏవో స్వర్ణలత

టంగుటూరు: ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని వ్యవసాయాధికారి స్వర్ణలత అన్నారు. శుక్రవారం ఏపీ సీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులకు ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం సాగు ఎంతో ముఖ్యమన్నారు. ప్రకృతి సేద్యం చేయడం వల్ల పెట్టుబడి తగ్గడంతో పాటు అధిక దిగుబడి సాధించవచ్చని, అంతేకాకుండా ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించవచ్చన్నారు. వెలుగు సిబ్బంది, వ్యవసాయ, ఉద్యానశాఖ సిబ్బంది సహకారంతో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసికట్టుగా ప్రకృతి వ్యవసాయంపై మరింత విస్తృతంగా గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఏపీఎం సుబ్బారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం గురించి మహిళా సంఘాలలోని ప్రతి మహిళా రైతును చైతన్యపరిచే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం సుబ్బారావు, వెలుగు సిబ్బంది, సీసీలు, వీఏఏలు, వీవోఏలు, ఎంటీ ఎస్తేరమ్మ, యూనిట్ ఇన్‌చార్జులు, వెంకట్రావు, విజయలక్ష్మీ, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

సీఎస్‌పురం(పామూరు): మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ అని వైఎస్సార్ సీపీ నాయకులు కదిరి పార్థసారది, పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి అన్నారు. మండలంలోని కోవిలంపాడు మసీదులో శుక్రవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో ఉంటే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఐక్యతను పెంపొందిస్తుందన్నారు. ఈసందర్భంగా మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వారు పాల్గొని ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ టి.బాబురావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మునగల నారాయణరెడ్డి, డాక్టర్ పి.వీరన్నగౌడ్, నున్నా నారాయణ, ఇరగని మాధవరావు, షేక్.సత్తార్, గోపీ, పాశం సురేష్ పలువురు పాల్గొన్నారు. కనిగిరిలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రార్థనలు చేశారు.

పారదర్శకంగా జీవనోపాధుల ప్రణాళిక



కొండపిలో మాట్లాడుతున్న కృష్ణకుమారి



పామూరులో మాట్లాడుతున్న ఏపీఎం

కొండపి: స్వయం సహాయక సంఘ సభ్యులకు వార్షిక జీవనోపాధులు ఆర్థిక ప్రణాళికలు తయారు చేయాలని స్పెషల్ ఆఫీసర్ కృష్ణకుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని డీఆర్‌డీఏ వెలుగు కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బీ గోపీనాథ్ అధ్యక్షతన మండలంలోని అనకర్లపూడి క్లస్టర్ పరిధిలోని అనకర్లపూడి, నెన్నూరురపాడు, మూగచింతల, ముప్పరాజుపాలెం గ్రామాలకు సంబంధించిన, వీవోఏ లకు ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు మర్రిపూడి కామేశ్వరి, అనకర్లపూడి సీసీ కృష్ణారెడ్డి, రమణమ్మ, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్‌హెచ్‌జీల రుణ ప్రణాళిక, జీవనోపాధుల యాక్షన్ ప్లాన్‌ను ఎన్యూమరేటర్లు పారదర్శకంగా చేపట్టాలని ఏపీఎం ఎం.లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఎస్‌హెచ్‌జీల రుణ, జీవనోపాధుల యాక్షన్‌ప్లాన్‌కు సంబంధించి ప్రతి గ్రామ సంఘం నుంచి 5 మందిని 10వ తరగతి, ఆపై చదువులు ఉన్న వారిని ఎంపికచేసుకుని మూడు రోజులపాటు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీలు టి.కాశయ్య, డి.సుబ్రమణ్యం, ఎం.నారాయణమ్మ, వీఓఏలు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.